ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మంచిర్యాల
జిల్లా వార్తలు
5
గురువారం 15 ఆగస్టు 2024



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

జైపూర్, ఆగస్టు 14: ప్రతీ ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో సత్యనారాయణ పేర్కొన్నారు. కిష్టాపూర్‌లో డెంగ్యూ కేసు నమోదై నందున బుధవారం ఆర్‌డబ్ల్యూఎస్, వైద్య సిబ్బంది గ్రామాన్ని సందర్శించారు. డెంగ్యూ కేసు నమోదైన వ్యక్తి ఇంటి చుట్టుపక్కల బ్లీచింగ్ పౌడర్ చల్లి మురుగు కాలువల్లో దోమల నివారణ మందులను స్ప్రే చేయించారు. గ్రామంలో రోడ్డు తెగిపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు ఎంపీడీవోకు విన్నవించగా కల్వర్టు నిర్మించాలని కార్యదర్శిని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఎంపీవో శ్రీపతి బాపురావు, ఏఈ విద్యాసాగర్, మెడికల్ ఆఫీసర్ శ్రావ్య, పాల్గొన్నారు.



నిల్వ ఉన్న నీటిని పారబోయిస్తున్న ఎంపీడీవో, ఎంపీవో

ఆకట్టుకున్న చెస్ పోటీలు

మందమర్రిటౌన్, ఆగస్టు 14: మందమర్రి లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 14, 17 బాల బాలికలకు బుధవారం చెస్ పోటీలను జిల్లా చెస్ అసోసియేషన్ వారు నిర్వహించారు. ఎస్‌జీఎఫ్ కార్యదర్శి ఫణిరాజ్, మాజీ ఎంపీపీ వజీర్ సుల్తాన్‌లు ప్రారంభించారు. పోటీల్లో 180 మంది పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం విజేతలు జోనల్ స్థాయికి ఎంపిక కాగా వారికి ట్రస్మా అధ్యక్షుడు దామెర్ల సిద్దయ్య, జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి బహుమతులు అందజేశారు. జిల్లా చెస్ అసోసియేషన్ సభ్యులు కొంగల తిరుపతిరెడ్డి, ఆదిలాబాద్ జిల్లా చైర్మన్ ఈగ కనకయ్య, పరిమళ, సురేందర్‌గౌడ్, శ్రీను, సదానందం, వరలక్ష్మీ, ఇందిర, కల్పన, కుమార్, రేణుక, విజయ్‌కుమార్, పీఈటీలు పాల్గొన్నారు.



చెస్ పోటీల్లో తలపడుతున్న విద్యార్థులు

స్వాతంత్ర్య వేడుకలకు ఏర్పాట్లు పూర్తి



స్వాతంత్ర్య వేడుకలకు సిద్ధమైన కలెక్టరేట్

మంచిర్యాల కలెక్టరేట్, ఆగస్టు 14: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవాలకు సర్వం సిద్ధం చేశారు. ఉదయం 10.03 గంటలకు జాతీయపతాకాన్ని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాలరావు ఆవిష్కరించనున్నారు. 10.15 గంటలకు వందన స్వీకారం. 10.35 గంటల వరకు ముఖ్య అతిథి సందేశం, 11.05 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు, 11.05 నుంచి 11.30 గంటల వరకు శకటాల ప్రదర్శన, 11.30 నుంచి 12 గంటల వరకు ప్రశంసాపత్రాల పంపిణీ, 12.30 గంటల వరకు స్టాల్స్ సందర్శన, 12.30 గంటలకు వందన సమర్పణ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డీఆర్‌డీఏ అనుబంధ మహిళ సంఘాల ఆధ్వర్యంలో ఇందిర మహిళ శక్తి సంబంధిత ధనలక్ష్మీ ఈవెంట్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నట్లు డీఆర్‌డీవో కిషన్ తెలిపారు. కలెక్టరేట్‌లో క్యాంటీన్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. క్యాంటీన్‌ను సైతం మహిళ సంఘాలతో నడిపించనున్నట్లు తెలిపారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ కుమార్‌దీపక్

ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

కలెక్టరేట్ కార్యాలయంలో జరిగే స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను కలెక్టర్ కుమార్ దీపక్ బుధవారం పరిశీలించారు. ఏర్పాటు చేసిన స్టాళ్లు, సభా వేదిక పనులను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఆయన వెంట డీఆర్‌డీవో కిషన్ ఉన్నారు.

ముస్తాబువుతున్న ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు

దండేపల్లి: స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, గ్రామ పంచాయితీ కార్యాలయాలతోపాటు, వ్యాపార, వాణిజ్య సంస్థలు ముస్తాబు చేస్తున్నారు. సిబ్బంది కార్యాలయాలను ముస్తాబు చేస్తూ పరిసరాలను శుభ్రం చేశారు. ఎక్కడ చూసిన స్వాతంత్ర దినోత్సవాలకు ముస్తాబు చేస్తూ కనిపించారు.

జ్వర బాధితులకు మెరుగైన వైద్యసేవలు

జీజీహెచ్‌ను తనిఖీ చేసిన కలెక్టర్



రోగులతో మాట్లాడుతున్న కలెక్టర్

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 14: సీజనల్ వ్యాధుల బారినపడి ప్రభుత్వాసుపత్రుల్లో చికిత్స పొందుతున్న జ్వరపీడితులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధ వారం జిల్లా కేంద్రంలోని జీజీహెచ్ (ప్రభుత్వ జనరల్ అసుపత్రి)ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరిశ్చంద్రారెడ్డితో కలిసి ఆసుపత్రిలోని వార్డులను పరిశీలించి వైద్యసేవలపై ఆరా తీశారు. రోగులు, వారి బంధువులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రులను సందర్శించి వైద్య సేవలను మరింతగా మెరుగుపర్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. మందుల కొరత లేకుండా స్థానికంగా కొనుగోలు చేసి రోగులకు అందిస్తున్నామన్నారు. జనరల్ ఆసుపత్రికి కుమరంభీం ఆసిఫాబాద్‌తోపాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుంచి రోగులు ఎక్కువగా వస్తున్నారని, దీంతో రోగుల తాకిడి ఎక్కువగా ఉందన్నారు. ఒక్క పేషెంట్‌కు ఒకే అటెండెంట్ ఉండాలన్నారు. ఆర్‌ఎంఓలు భీష్మ, శ్రీమన్నారాయణ, శ్రీధర్, తదితరులు ఉన్నారు.

జ్వరాల వ్యాప్తి అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలి

మంచిర్యాల కలెక్టరేట్: సీజనల్ వ్యాధులు, విష జ్వరాల వ్యాప్తిని అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. బుధవారం హైద్రాబాద్ నుంచి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్, అదనపు కలెక్టర్, అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు, విష జ్వరాల నియంత్రణపై అధికారుల సమన్వయంతో చర్యలు చేపట్టాలని, పాటించాల్సిన ముందు జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని కొనసాగించాలన్నారు. వసతి గృహాలు, పాఠశాలలు, భవన నిర్మాణ ప్రదేశాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వీధి కుక్కలు, కోతుల బెడద నివారించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ కుమార్ దీపక్ కలెక్టరేట్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని, వైద్య శిబిరాలను నిర్వహించాలని సూచించారు.

ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ



మంచిర్యాలలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు, జైపూర్ ఎస్టీపీపీలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో అధికారులు

మంచిర్యాల కలెక్టరేట్, ఆగస్టు 14: హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలో బీజేపీ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఐబీ చౌరస్తా నుంచి రైల్వేస్టేషన్, ముఖరాం చౌరస్తా మీదుగా ఓవర్ బ్రిడ్జి సరస్వతి శిశుమందిర్ పాఠశాల వరకు కొనసాగింది. బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ప్రతీ ఒక్కరు పండగలా జరుపుకోవాలన్నారు. నాయకులు అశ్విన్, రాము, రాజు, రాకేష్, ప్రవీణ్, శ్రీదేవి, శ్రీనివాస్, సుజిత్, తిరుమల, పాల్గొన్నారు.

జైపూర్: జైపూర్‌లోని ఎస్టీపీపీలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్టీపీపీ ఈడీ రాజశేఖర్ రావు హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం, సింగరేణి ఆదేశాల మేరకు ప్రతీ ఒక్కరు తమ ఇండ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని కోరారు. అనంతరం అందరికి జాతీయ జెండాలను పంపిణీ చేశారు. జీఎం శ్రీనివాసులు, అధికారులు జేఎస్‌సింగ్, సుధాకర్, మదన్‌మోహన్, ప్రభాకర్, ఠాకూర్ మోహన్‌సింగ్, ఏఐటీయూసీ పిట్ సెక్రెటరీ సత్యనారాయణ, సీఎంవోఏఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ సముద్రాల శ్రీనివాస్ , ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

దండేపల్లి: ఎందరో మహనీయుల త్యాగాలతోనే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని బీజేపీ మండల అధ్యక్షుడు గోపతి రాజయ్య, కోఆర్డినేటర్ బందెల రవిగౌడ్ అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు విద్యార్థులతో హర్ ఘర్ తిరంగ ర్యాలీని బస్టాండ్ వరకు నిర్వహించారు. వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం తీసుకవచ్చిన మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకునేందుకు హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. గురువారం ప్రతీ ఇంటిపై జాతీయ జెండా రెపరెపలాడన్నారు. మాజీ ఎంపీపీ గురువయ్య, నాయకులు శ్రీనివాస్, సురేందర్, శేఖర్, శ్రీనివాస్, ఉమేష్, అనిల్, సత్యం, రవీందర్, సత్యనారాయణ, సురేష్, నర్సింగ్, సురేష్, మధుకర్, సత్తయ్య మల్లేష్, శివ, పాల్గొన్నారు.

కాసిపేట: హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతీ ఒక్కరు ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు సూరం సంపత్ పేర్కొన్నారు. ధర్మారావుపేట లంబాడితండాలో జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ప్రసన్న, భుక్య నాగరాజు, సాయికృష్ణ, సాయి పాల్గొన్నారు.

దుప్పిని హతమార్చిన కేసులో నిందితుల అరెస్టు

బెల్లంపల్లి, ఆగస్టు 14 : పెర్కపల్లి గ్రామంలో దుప్పిని వేటాడి చంపి మాంసం వండిన వారిని అరెస్టు చేసి జరిమానా విధించినట్లు ఎఫ్ఆర్వో పూర్ణచందర్ తెలిపారు. స్థాని కంగా బుధవారం ఆయన మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. పెర్కపల్లి గ్రామంలో దుప్పిని చంపి మాంసం వండారనే సమాచారం మేరకు కొందరి ఇళ్లల్లో తనిఖీలు చేయగా వండిన దుప్పి మాంసం, కొంత మంది వద్ద వండని దుప్పి మాంసం లభించిందన్నారు. వారిని విచారించగా సింగతి శ్రీకాంత్, పెద్ది రాజ శేఖర్, సింగతి శ్రీనివాస్, కళ్యాణ మల్లేష్, చింతం జీవన్‌కుమార్‌లు నేరస్తులుగా రుజువైందని వీరిని అరెస్టు చేసి కేసు నమోదు చేసి రూ.2 లక్షల జరిమానా విధించినట్లు తెలిపారు. వన్యప్రాణులను హతమార్చితే చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. బెల్లంపల్లి అటవీ శాఖ అధికారులు సతీష్‌కుమార్, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

సినిమా వార్తల కోసం www.andhrajyothy.comను క్లిక్ చేయండి

వాహనాల కండీషన్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 14 : పోలీస్ వాహనాల కండీషన్‌పై ఆయా పోలీస్‌స్టేషన్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని డీసీపీ భాస్కర్ అన్నారు. బుధవారం పెట్రోకార్, హైవే పెట్రోలింగ్ వాహనాలను బెల్లంపల్లి ఎంటీఓ సంపత్‌తో కలిసి పరిశీలించి వాహనాల పనితీరు, నిర్వాహణ, ట్యాబ్స్ పనితీరు, వీహెచ్ఎఫ్ సెట్, జీపీఎస్‌ల పనితీరుతోపాటు టూల్ కిట్స్‌ను తనిఖీ చేశారు.

కేసు నమోదు

మందమర్రిటౌన్, ఆగస్టు 14 కేకే ఓసీపీ సమీపంలోని జాతీ య రహదారి పక్కన గల సమాధులను పవన్‌కుమార్, మరికొందరు ఎక్స్‌కావేటర్‌తో కూల్చివేశారని మరం రామకృష్ణ ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ రాజశేఖర్ బుధవారం తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

సంక్షిప్త సమాచారం..

తిర్యాణి: సమగ్రశిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని సమగ్రశిక్ష జిల్లాజేఏసీ నాయకులు దేవేందర్, మహేశ్వర్‌పేర్కొన్నారు. బుధవారం మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

కెరమెరి: మండలకేంద్రంలోని జడ్పీఎస్ఎస్‌పాఠశాలలో విద్యార్థులకు, సిబ్బందికి మహిళలు, పిల్లలపై జరుగుతున్న లైంగికనేరాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపైషీటీంఇన్‌చార్జి వెంకటేశ్వర్,సభ్యులు బుధవారంఅవగాహన కల్పించారు.

లింగాపూర్: మండలంలోని జాముల్‌ధర గ్రామపంచాయతీ లోని కనేపల్లి, మారుగూడ, నాగుగుడా, జాముల్‌ధర, రేంగాగూడ తదితర ఆదివాసీ గూడాల్లో వీధిలైట్లులేక అంధకారం నెలకొందని ఆదివాసీనాయకులు పేర్కొన్నారు. అధికారులు స్పందించి గూడాల్లో వీధిలైట్లు ఏర్పాటు చేయాలన్నారు.

పెంచికలపేట: విద్యార్థులు మత్తుపదార్థాలకు, చెడుఅలవాట్లకు దూరంగా ఉండాలని ఎస్సైకొమురయ్య అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో పోలీసులు మీకోసంలో భాగంగా డ్రగ్స్, గంజాయి మత్తుపదార్థాలు నిర్మూల నపై సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు.

-మండల పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. గౌరవఅధ్యక్షుడిగా నరేష్, అధ్యక్షుడిగా రాకేష్, ఉపాధ్యక్షులుగా రాకేష్, అర్చన, ప్రధానకార్యదర్శిగా చంద్రశేఖర్, కోశాధికారిగా శ్రీకాంత్, సలహాదారులుగా కృష్ణయ్య తదితరు లను ఎన్నుకున్నారు.

సిర్పూర్(టి): మొక్కలపెంపకంతోనే పర్యావరణానికి మనుగడ ఉంటుందని ఎస్బీఐమేనేజర్ నూతన్‌రెడ్డి అన్నారు. బుధవారంఎస్బీఐ ఎదుట మొక్కను నాటారు.

సిర్పూర్(టి): ఉన్నతవిద్యను అభ్యసించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సిర్పూర్(టి) గ్రామపంచా యతీలో జరిగినఅభివృద్ధిపై నిజాలు తెలుసుకోకుండా ఆరోపణలు చేయడం సరికాదని మాజీసర్పంచ్ కీజర్ హుస్సేన్ అన్నారు. ఏపనిచేయకుండా నిధులు కాజేశామని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నిరూపిస్తే ఏవిచారణకైనా సిద్ధమన్నారు. ఒకవేళ నిరూపించకపోతే ఆయన రాజకీయసన్యాసం చేపడతారాఅని ప్రశ్నించారు.

దహెగాం: బీజేపీ మండల ఓబీసీ అధ్యక్షుడిగా సంజీవ్‌ను నియమిస్తూ ఎంపీగోడంనగేష్, ఎమ్మెల్యేహరీష్‌బాబు బుధవారం ఆయనకు నియామక పత్రం అందజేశారు.

బెజ్జూరు: బాధిత కుటుంబానికి అండగాఉంటానని నియోజకవర్గకాంగ్రెస్ పార్టీఇన్‌చార్జి రావిశ్రీనివాస్‌అన్నారు. మండలంలోని ఇప్పలగూడ గ్రామానికి చెందిన అమ్మక్క అనారోగ్యంతో మృతిచెందగా బాధితకుటుంబాన్ని పరామర్శించారు.

కౌటాల: గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలని ఐటీడీఏ డిప్యూటీడైరెక్టర్ రమాదేవి అన్నారు.బుధవారం మండలంలోని గురుడుపేట, వీర్దండి, మొగడ్‌దగడ్‌గ్రామాల్లో పర్యటించారు.

కాగజ్‌నగర్: పట్టణంలో బుధవారం హరితవారోత్సవాల కార్యక్రమాన్ని పునర్నవ సోషల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.

-కాగజ్‌నగర్‌రూరల్ సీఐ రాంబాబు బుధవారం మల్టీజోన్-1హైదరాబాద్‌కు బదిలీఅయ్యారు. ఆయనస్థానంలోశ్రీనివాస్‌రావును నియమిస్తూఐజీ ఉత్తర్వులు జారీచేశారు.

-విద్యార్థులు, యువత ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజం పురోగతి సాధిస్తుందని డాక్టర్ శివదర్శన్ అన్నారు. ప్రభుత్వడిగ్రీకళాశాలలో ఆయన మాట్లాడుతూ వ్యాయామం, సమతులమైన ఆహారంతీసుకుని ఆరోగ్యంగా జీవించవచ్చన్నారు.

రెబ్బెన:దేశసమైక్యత కోసం పాటుపడుదామని బీజేపీ జిల్లా అధికారప్రతినిధి కేసరిఅంజనేయులుగౌడ్ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ప్రతిఇంటిపై జెండాఎగురవేయాలన్నారు.

హిందూ సంఘాల బంద్ విజయవంతం



మంచిర్యాలలో ర్యాలీ నిర్వహిస్తున్న హిందూ సంఘాల ఐక్యవేదిక నాయకులు

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 14: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ బుధవారం హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ విజయవంతమైంది. వ్యాపార వాణిజ్య సంస్థలతోపాటు ప్రైవేటు విద్యా సంస్థలు బంద్‌లో పాల్గొన్నాయి. బంద్ కారణంగా మార్కెట్ ఏరియా నిర్మానుష్యమైంది. ఐబీ చౌరస్తా నుంచి ర్యాలీని ప్రారంభించి వెంకటేశ్వర థియేటర్, అర్చనటెక్స్ చౌరస్తా, మార్కెట్, పోలీస్‌స్టేషన్ రోడ్, రైల్వేస్టేషన్, శ్రీనివాస థియేటర్, ఫ్లైఓవర్ బ్రిడ్జి మీదుగా తిరిగి ఐబీ వరకు ర్యాలీ నిర్వహించారు. బంద్‌కు సహకరించిన వ్యాపారస్తులకు, విద్యాసంస్థల యాజమాన్యాలకు ధన్యవాదాలు తెలిపారు. హిందూ సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు డేగ రవీందర్, ప్రధాన కార్యదర్శి కర్ణకంటి రవీందర్, వెంకటరెడ్డి, మల్లారెడ్డి, హరికృష్ణ పాల్గొన్నారు.

నస్పూర్: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరిగిన దాడులకు నిరసనగా నస్పూర్ పట్టణంలో వ్యాపార, వాణిజ్య, విద్యా సంస్థలు బంద్ పాటించాయి. హిందూ సంఘాల ఐక్యవేదిక నాయకులు బోయిని రవికుమార్, రవనవేని శ్రీనివాస్, పిట్టల రవి, తిరుపతి, రంజిత్ పాల్గొన్నారు.

భీమారం: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరిగిన దాడికి నిరసనగా మండలంలో బంద్ పాటించారు. దుకాణాలు, పాఠశాలలను స్వచ్ఛందంగా మూసివేశారు. మండల కేంద్రంలోని షాపులు, హోటళ్లు, ఇతర వ్యాపారాలు తెరుచుకోలేదు

జైపూర్: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను వ్యతిరేకిస్తూ మండల కేంద్రంలో దుకాణాలను స్వచ్ఛందంగా మూసివే శారు.

లక్షెట్టిపేటరూరల్: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ హిందూ సంఘాల ఐక్యవే దిక ఆధ్వర్యంలో ఇచ్చిన బంద్ విజయవంతమైంది. అన్ని వ్యాపార సంఘాలు మద్దతు తెలిపి దుకాణాలను మూసివేశారు. రమేష్‌చంద్ జైన్, జగన్ మోహన్‌రెడ్డి, మధు, పాల్గొన్నారు.

జన్నారం: మండల కేంద్రంలో హిందూసంఘాలు ఇచ్చిన బంద్ విజయవంతమైంది. వాణిజ్య సంస్థలు, దుకాణాలు, హోటళ్లు మూసివేశారు.

కొవ్వొత్తులతో ర్యాలీ

చెన్నూరు: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా చెన్నూరు పట్టణంలో హిందూ ఐక్యవేదిక నాయకులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. బంగ్లాదేశ్‌లో హిందువులందరు క్షేమంగా ఉండాలని, ఇందుకోసం ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగాల పేరు మార్పిడిలో మోసగించిన ఇరువురి అరెస్టు

- అరెస్టు అయిన వారిలో ఓ కౌన్సిలర్

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 14: మంచిర్యాల మున్సిపాలిటీలో ఉద్యోగాల పేరు మార్పిడిలో మోసగించిన సుదమల్ల హరికృష్ణ, మాడుగు నవీన్ అనే ఇరువురిని అరెస్టు చేసినట్లు పట్టణ సీఐ బన్సీలాల్ తెలిపారు. బుధవారం కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. మంచిర్యాల మున్సిపల్ కార్యాలయం పరిధిలో విధులు నిర్వహిస్తున్న 22 మంది కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికులు తమ తల్లిదండ్రుల అనారోగ్య సమస్యల కారణంగా వారికి బదులుగా విధులు నిర్వహిస్తున్నారని, వారి పేర్ల మార్పిడికి ఒక్కొక్కరికి రూ.55వేలు ఖర్చు అవుతుందని అప్పటి కాంట్రాక్ట్ లేబర్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మాడుగుల నవీన్, గౌరవ అధ్యక్షుడు, 5వ వార్డు కౌన్సిలర్ సుదమల్ల హరికృష్ణలు నమ్మించారు. నందనగిరి శ్యామ్యూల్, సందా రాజేష్, రాయ ల అరుణ్‌కుమార్, దామేర సుధాకర్, పల్లెపు సం దీప్, సందిళ్ల మధూకర్, చిప్పకుర్తి తిరుపతి, పొనూరి పవన్‌కుమార్‌ల నుంచి రూ.4.40లక్షలు తీసుకున్నారని తెలిపారు. పని కాకపోవడంతో బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అరెస్టు చేసి విచారణ చేపట్టగా నవీన్ రూ.2లక్షలు, రూ.2.40 లక్షలను హరికృష్ణ సొంతానికి వాడుకున్నట్లు నిర్ధారణ అయిందని తెలిపారు. నిందితులిద్దరిని రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పర్చినట్లు సీఐ తెలిపారు.

బీసీ జెండా ఆవిష్కరణ

జన్నారం, ఆగస్టు 14 : మండల కేంద్రంలోని పొనకల్‌లో అంబేద్కర్ విగ్రహం ఎదురుగా బుధవారం బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం నాయకులు బీసీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య మాట్లాడుతూ బీసీల్లో చైతన్యం కలగడానికి రాష్ట్రస్థాయిలో గ్రామ గ్రామాన బీసీ జెండా ఆవిష్కరించి ఐక్యత చాటాలన్నారు. కార్యక్రమంలో నాయకులు నరస్సయ్య, లక్ష్మీనారయణ, శ్రీనివాస్‌గౌడ్, శంకరయ్య, నర్సింహులు, శ్రీధర్, రాజయ్య, నరేష్, మహేష్, భాస్కర్‌గౌడ్, వంకర్, జలపతి, గంగాధర్, భూమాచారి, సూర్యం, మహేష్, సత్తన్న, శ్రీనివాస్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐ అడ్మిషన్ల గడువు పొడిగింపు

ఏసీసీ, ఆగస్టు 14 : జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు ఐటీఐలలో మూడో దఫా అడ్మిషన్‌ల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు గడువు ఈనెల 17 వరకు పొడిగించినట్లు మంచిర్యాల ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ రమేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్‌సీవీటీ ప్యాటన్‌లో వివిధ ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ ట్రేడ్‌లలో శిక్షణ పొందడానికి మూడో దఫాలో అడ్మిషన్లకు ఆన్‌లైన్‌లో అప్లయి చేసుకో వాలని సూచించారు. మొదటి, రెండో దఫాలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు కేవలం వెబ్ ఆప్షన్స్ నమోదు చేస్తే సరిపోతుందన్నారు. మొదటి సారి దరఖాస్తు చేసే వారు రూ.100 చెల్లించి వెబ్ ఆప్ష న్స్‌తో దరఖాస్తును ఆన్‌లైన్‌లో సమర్పించాలని సూచించారు.

డిగ్రీ కళాశాల ఎఫ్ఏసీ ప్రిన్సిపాల్‌గా పట్వర్ధన్

చెన్నూరు, ఆగస్టు 14: కిష్టంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎఫ్ఏసీ ప్రిన్సిపాల్‌గా డాక్టర్ ఎంవీ పట్వర్ధన్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన ప్రిన్సిపాల్ శ్రీదేవి కాగజ్‌నగర్‌కు బదిలీ అయ్యారు. చెన్నూరుకు చెందిన పట్వర్ధన్ మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకునిగా పనిచేశారు.

వృద్ధులకు ఆయుర్వేద వైద్యశిబిరం

నస్పూర్, ఆగస్టు 14 : నస్పూర్‌లోని ఆయుర్వేద డిస్పెన్సరీలో బుధవారం వృద్ధులకు ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా ఇన్‌చార్జి డాక్టర్ పద్మజ హాజరయ్యారు. ముందుగా వైద్య సూచనలతో కూడిన కరపత్రాలు ఆవిష్కరించారు. 70 మంది వృద్ధులకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులు పంపిణీ చేశారు. డీపీఎం రవీందర్, వైద్యులు వందన, శృతి, సమత, ఫార్మాసిస్ట్ పుష్పాంజలి, సిబ్బంది కిషన్, శ్రీనివాస్, కమలాకర్, ముజఫర్, తదితరులు పాల్గొన్నారు.

వలస కూలీ మృతి

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 14 : జిల్లా కేంద్రంలో బుధవారం మహారాష్ట్రకు చెందిన కైలాస్‌రెడ్డి (40) అనే వలస కూలీ మృతి చెందినట్లు ఏఎస్సై దివాకర్ తెలిపారు. బల్లార్షాలోని కన్నంబరి ప్రాంతానికి చెందిన కైలాస్‌రెడ్డి కొన్ని రోజుల క్రితం మంచిర్యాలకు కూలీ పని కోసం వలస వచ్చాడని, పేయింటింగ్ పని చేస్తూ జీవనం సాగించేవాడని చెప్పారు. ఇటీవల మద్యానికి బానిసయ్యాడు. ఈ నేపథ్యంలో అతిగా మద్యం సేవించి ముఖరాం చౌరస్తా ఏరియాలో ఓసెల్ పాయింట్ ఎదుట మృతిచెంది ఉన్నాడని తెలిపారు. స్థానికుల సమాచారంమేరకు మృతదేహాన్ని పరిశీలించిబంధువులకు సమాచారంఅందించామని చెప్పారు. మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రి మార్చురీలో భద్రపరిచినట్లు ఆయన తెలిపారు. కేసుదర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆటో కార్మికుల సమావేశం

నస్పూర్, ఆగస్టు 14 : నస్పూర్ మండల ఆటో కార్మికుల సమావేశం స్థానిక ఎంఎం గార్డెన్‌లో బుధవారం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు తూముల నరేష్ హాజరయ్యారు. సమావేశం అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా చిలుక మల్లేష్, అధ్యక్షుడిగా రాగిడి రాజు, వర్కింగ్ ప్రసిడెంట్‌గా బద్రి శివతో 22 సభ్యులతో కూడిన కమిటీని ప్రకటించారు.

హాజీపూర్: జైహనుమాన్ హాజీపూర్ ఆటోయూనియన్ అధ్యక్షుడిగా మల్యాలశ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం నిర్వహించిన సమావేశంలో అధ్యక్షుడిగా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా కోట రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా ఎండీ రఫీక్, క్యాషియర్‌గా ఆసాది ప్రవీణ్, ముప్పిడి లక్ష్మణ్‌లను ఎన్నుకున్నారు.

పద్మల్ పూరీ కాకో ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే

దండేపల్లి, ఆగస్టు 14: గుడిరేవు గోదావరి ఒడ్డున గల ఆదివాసి గిరిజన ఆరాధ్య దైవమైన పద్మల్‌పురి కాకో ఏత్మల్‌సార్ పేన్ ఆలయంలో బుధవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యేగా మొదటిసారి ఆలయానికి వచ్చారు. మాజీ సర్పంచు చిట్ల మంజుభార్గవి, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సల్లు, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

బీసీ మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలి

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 14 : కేంద్ర ప్రభుత్వం బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని బుధవారం జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు ఐబీ చౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, రాములు, బీంసేన్, శ్రీనివాస్, సతీష్, భీమ్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

యువకుడి దారుణ హత్య



దేవయ్యఅలియాస్ దేవేందర్(ఫైల్)

లక్షెట్టిపేటరూరల్, ఆగస్టు 14: లక్షెట్టిపేట పట్టణంలోని గురునానక్ ఫంక్షన్ హాల్ సమీపంలో హాజీపూర్ మండలం సబ్బేపల్లి గ్రామానికి చెందిన బోల్ల వ్యాపారి చింతల దేవయ్య అలియాస్ దేవేందర్ (37) మంగళవారం రాత్రి హత్యకు గురయ్యాడు. మృతుడి హత్యకు వివాహేతర సంబంధం, పాత కక్షలు కారణమని తెలుస్తోంది. ఎస్ఐ సతీష్, మృతుడి కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. దేవయ్య అలియాస్ దేవేందర్‌కు హాజీపూర్ మండలం దొనబండ గ్రామానికి చెందిన మహిళతో వివాహేతర సంబంధం ఉండేది. ఈ విషయం మహిళ భర్తకు తెలియడంతో పలుమార్లు ఆమెను హెచ్చరించాడు. అయినా వివాహేతర సంబంధం కొనసాగించడంతో మనస్తాపంతో భర్త ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతడి ఆత్మహత్యకు కారణమైన దేవేందర్‌ను ఎలాగైనా హతమార్చాలని సోదరులు ఎదురు చూస్తున్నారు. కాగా దేవేందర్ వ్యాపారం నిమిత్తం రోజు లక్షెట్టిపేటకు వస్తుంటాడు. మంగళవారం లక్షెట్టిపేటకు వచ్చి పని ముగిసిన అనంతరం ఓ వైన్స్ షాపులో మద్యం తాగడానికి వెళ్లాడు. గమనించిన ఆత్మహత్యకు పాల్పడ్డ వ్యక్తి సోదరులు కోట సత్తయ్య, రాజయ్యతోపాటు మరికొందరు దేవేందర్‌తో కలిసి మద్యం తాగారు. మద్యం తాగిన అనంతరం దేవేందర్ ద్విచక్ర వాహనంపై ఇంటికి బయలుదేరగా వెంబడించి దాడి చేసి హతమార్చారు. రోడ్డు పక్కన మృతదేహం పడి ఉండడాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. కాగా రాత్రయినా దేవేందర్ ఇంటికి రాకపోవడంతో భార్య ఇంటి వద్ద ఎదురు చూస్తుండగా భర్త మృతి చెందినట్లు ఫోన్ ద్వారా పోలీసులు సమాచారం ఇచ్చారు. మృతుడి భార్య రాజేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, లక్షెట్టిపేట సీఐ నరేందర్ సంఘటన స్థలాన్ని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి అంత్యక్రియలు సబ్బేపల్లిలో ముగిశాయి. నిందితులు పరారీలో ఉన్నారని పోలీసులు తెలిపారు.

బంద్ విజయవంతం



సిర్పూర్(యు)లో నాయకుల ర్యాలీ

కెరమెరి/వాంకిడి/సిర్పూర్(యు),ఆగస్టు14: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను ఆపాలని బీజేపీ, హిందువాహిని ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ కెరమెరి, వాంకిడి, సిర్పూర్(యు) బుధవారం విజయవంతం అయింది. ఉదయం నుంచి దుకాణాలు, హోటళ్లు, ఇతర వ్యాపారకేంద్రాలన్నీ బంద్‌పాటించాయి. కెరమెరిలో హిందూ వాహిని నాయకులు ఉమేష్, సుభాష్, తుకారాం, శ్రీకాంత్, అజయ్, వాంకిడిలో హిందూసభ్యులుసుచిత్,మొండి,నరేందర్, సిర్పూర్(యు)లో మార్కెట్‌కమిటీ మాజీచైర్మన్ ఆత్రం భగవంత్‌రావు, మాజీఎంపీపీ ఆత్రం దౌలత్‌రావు, బీజేపీ మండలఅధ్యక్షుడు గేడం శంభూ, తదితరులు పాల్గొన్నారు.



మైసమ్మ ఆలయంలో జీఎం పూజలు

శ్రీరాంపూర్, ఆగస్టు 14: ఆర్కే-5బీసెక్షన్ ప్రాంగణంలో ఉన్న మైసమ్మ ఆలయంలో బుధవారంఏరియాజీఎం బీసంజీవరెడ్డి పూజలుచేశారు. అనంతరం మహాఅన్నదానం నిర్వహించారు. గనిబంద్ అయినందున హోమం నిర్వహించి అమ్మవారివిగ్రహాన్ని గురువారంగోదావరినదిలో నిమజ్జనం చేయనున్నారు.

ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక

శ్రీరాంపూర్, ఆగస్టు 14:స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీరాంపూర్ ఏరియాజీఎం కార్యాలయంలోని ఫైనాన్స్‌అండ్‌అకౌంట్స్ విభాగంలో పనిచేస్తున్న ఆదెమధు, చిలుములరజితఉత్తమఉద్యోగులుగా ఎంపికయ్యారు.

రెబ్బెన: బెల్లంపల్లి ఏరియాలో ఉత్తమ ఉద్యోగుల వివరాలను జీఎం శ్రీనివాస్ ప్రకటించారు. కైరిగూడ ఈపీఆపరేటర్ ఎంజారపు విజయకుమార్, కైరిగూడ ఈపీ ఆపరేటర్ సాలిగాం రవి, కైరిగూడ ఈపీఫిట్టర్ ఆకుల గంగయ్య, గోలేటి సీహెచ్‌పీ సీనియర్‌అసిస్టెంట్ గోలిప్రసాద్ ఎంపికైనట్టు తెలిపారు. అలాగే ఉత్తమ ప్రతిభకనబరిచిన విద్యార్థి డిలోకేష్(గోలేటి సింగరేణి పాఠశాల)ఎన్నికైనట్టు తెలిపారు.

అధికారులకు సన్మానం

శ్రీరాంపూర్, ఆగస్టు 14: శ్రీరాంపూర్ ఏరియాలో పనిచేసి ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్తున్న అధికారులుయాదయ్య, శ్రీనివాస్‌ను అధికారుల సంఘం ఏరియాఉపాధ్యక్షుడు కె కిరణ్‌కుమార్, ఆర్కే-7గ్రూప్‌ఏజెంట్ రాముడు, ఇతరఅధికారులు శాలువాలతో సత్కరించారు. అదేవిధంగా శ్రీరాంపూర్ ఏరియా ఎస్టేట్స్‌ఆఫీసర్‌గా పనిచేస్తూ మందమర్రిఏరియాకు బదిలీపై వెళ్తున్న స్వప్నను ఏరియాజీఎం సంజీవరెడ్డి బుధవారం ఘనంగా సన్మానించారు.

ఎస్ఓటు జీఎంకు సన్మానం: ఖైరిగూడ ఓసీపీప్రాజెక్ట్ అధికారిగా పనిచేసిశ్రీరాంపూర్ ఏరియాఎస్ఓటు జీఎంగాబదిలీపైవచ్చిన ఎన్ సత్యనారాయణను టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు.

జీఎంకు సన్మానం

రెబ్బెన: బెల్లంపల్లి ఏరియాకు నూతనంగా వచ్చిన జీఎం శ్రీనివాస్, కైరిగూడ ఓపెన్ కాస్టు ప్రాజెక్టుఅధికారిగా బదిలీపైవచ్చిన నరేందర్‌ను తెలంగాణబొగ్గుగని కార్మిక సంఘం కైరిగూడ కమిటీసభ్యులు బుధవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ పిట్‌సెక్రెటరీ కార్నతం వెంకన్న, ఏరియాకార్యదర్శి మారిన్న వెంకటేష్, తదితరులున్నారు.

ఏర్పాటైన ఏఐటీయూసీ మైనింగ్ సబ్‌కమిటీ

రెబ్బెన, ఆగస్టు 14: కైరిగూడ ఓసీపీ గని ఏఐటీయూసీ మైనింగ్‌స్టాఫ్ ఏరియా సబ్ కమిటీని బుధవారం ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రెటరీ సోమారపు తిరుపతి, బెల్లంపల్లి రీజియన్ మైనింగ్ స్టాఫ్ సెక్రెటరి వంగరి రాజేశ్వర్‌రావు, బెల్లంపల్లి బ్రాంచ్ వైస్‌ప్రెసిడెంట్ బయ్య మొగిలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. బ్రాంచ్ సెక్రెటరీగా బండి రవీందర్, అసిస్టెంట్ సెక్రెటరీగా కె నరేష్‌కుమార్, ట్రేజర్గా ఎం సత్యనారాయణను ఎన్నుకున్నారు.

ప్రమాదాలు లేని సింగరేణియే లక్ష్యంగా పనిచేయాలి

మందమర్రిటౌన్, ఆగస్టు 14: ప్రమాదాలులేని సింగరేణియే లక్ష్యంగా అధికారులు, కార్మికులు పనిచేయాలని మందమర్రి ఏరియాజీఎం దేవేందర్ తెలిపారు. బుధవారం ఏరియాలోని కేకే5గనిని సందర్శించి కార్మికులనుద్దేశించి మాట్లాడారు. రక్షణ సూత్రాలను పాటిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా కార్మికసంఘాల నాయకులు జీఎంను ఘనంగా సన్మానించారు.

జీఎంను కలిసిన ఐఎన్‌టీయూసీ నాయకులు

మందమర్రిటౌన్, ఆగస్టు 14: మందమర్రి ఏరియా జీఎంగా బాధ్యతలు చేపట్టిన దేవేందర్‌ను ఐఎన్‌టీయూసీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. కేకే5గనిని జీఎం సందర్శించగా జీఎంనుఘనంగా సన్మానించారు.

ప్రభుత్వాన్ని విమర్శిస్తే సహించేది లేదు

మందమర్రిటౌన్, ఆగస్టు 14: తమకాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తే సహించ బోమని రాష్ట్ర కనీసవేతనాల సలహామండలి చైర్మన్, ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ జన రల్ జనక్‌ప్రసాద్ హెచ్చరించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభు త్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక అసత్యపు ఆరోపణలు చేస్తున్నారన్నారు. తనప్రాణం ఉన్నంత వరకు సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తానన్నారు. అనంతరం జనక్ ప్రసాద్‌ను సన్మానించారు.

మెరుగైన వైద్యం అందించాలి: కలెక్టర్


డీఎంహెచ్‌వోతో మాట్లాడుతున్న కలెక్టర్

కాగజ్‌నగర్, ఆగస్టు 14: ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యసేవలు అందించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం కాగజ్‌నగర్ ఏరియా ఆసుపత్రిని ఆయన తనిఖీచేశారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైనవైద్యం అందించాలన్నారు. అంటువ్యాధులు, సీజనల్ వ్యాధుల నియంత్రణకు మందులను అందుబాటులో ఉంచాలన్నారు. సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ఆసుపత్రి వార్డులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోలన్నారు. కార్యక్రమంలో జిల్లావైద్యాధికారి తుకారంభట్, డిప్యూటీడీఎంహెచ్‌వో సీతారాం, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బకాయిలు వెంటనే చెల్లించాలి

● ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు


కార్మికులతో ఎమ్మెల్యే హరీష్‌బాబు

కాగజ్‌నగర్, ఆగస్టు 14: కాగజ్‌నగర్ మున్సిపల్ కాంట్రాక్టు పారిశుధ్య కార్మికుల బకాయిలు వెంటనే చెల్లించాలని ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు డిమాండ్ చేశారు. బుధవారం కాగజ్‌నగర్ మున్సిపల్ కార్యాలయంలో కాంట్రాక్టు కార్మికుల సమ్మె శిబిరాన్ని సందర్శించారు. అనంతరం సీడీఎంఏ వీపీ గౌతంతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో కార్మికులకు అండగా తానే నిరవధిక దీక్షలో కూర్చుంటానని హెచ్చరించారు. ఆయన వెంట రాష్ట్ర కార్యవర్గసభ్యులు కొంగ సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ ఈర్ల విశ్వేశ్వర్‌రావు, చప్పిడి సత్యనారాయణ, వీరభద్రచారి, తదితరులు పాల్గొన్నారు.



స్వాతంత్ర్య దినోత్సవానికి సర్వం సిద్ధం



● ముస్తాబైన పరేడ్‌గ్రౌండ్
● ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, అదనపు కలెక్టర్, ఎస్పీ
● వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరుకానున్న తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్

ఆసిఫాబాద్, ఆగస్టు 14: జిల్లా కేంద్రంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించడానికి జిల్లా అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. వేడుకల్లో తనదైన ముద్రవేసే లక్ష్యంతో పోలీస్ యంత్రాంగం తన బలగాలతో కవాతు రిహార్సల్స్ చేస్తోంది. ఎస్పీ డీవీ శ్రీనివాస్‌రావు ఆసిఫాబాద్‌లో బలగాలకు కవాతు సందర్భంగా అనుసరించాల్సిన విధివిధానాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ హాజరుకానున్నారు. వేడుకల్లో బండ ప్రకాష్, కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎస్పీ డీవీ శ్రీనివాస్‌రావు గౌరవ వందనం స్వీకరించనుండడంతో అందుకు అనుగుణంగా ఏర్పాట్లుపూర్తి చేశారు.పోలీసులతో పాటు జిల్లా అధికార యంత్రాంగం ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన ప్రదర్శలు ఇచ్చేందుకు చర్యలు చేపడుతున్నారు. పరేడ్ గ్రౌండ్‌లో చేస్తున్న ఏర్పాట్లను బుధవారం కలెక్టర్, అదనపుకలెక్టర్ దీపక్ తివారి, ఎస్పీ శ్రీనివాస్‌రావు పరిశీలించారు. వివిధశాఖలకు సంబంధించి స్టాల్ కోసం షామియానాలను ఏర్పాటు చేశారు. అలాగే వివిధవిభాగాల్లో అత్యుత్తమ సేవలు అందించిన అధికారులకు వేడుకల సందర్భంగా అవార్డులు ప్రదానం చేయనున్నారు.


సిద్ధమవుతున్న సభా వేదిక

ముఖ్యఅతిథిగా తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్..

స్వాతంత్ర్య దినోత్సవానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ శాసనమండలి డిప్యూటి చైర్మన్ బండప్రకాష్ హాజరు కానున్నారు. గురువారం ఉదయం 10.00 గంటలకు పోలీసుపరేడ్ గ్రౌండ్‌చేరుకుని త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తారు. అనంతరం పోలీసుల గౌరవవందనం స్వీకరణ, జిల్లా ప్రగతిపై ప్రసంగం, స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం, విద్యార్థుల, జిల్లా కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు, అత్యుత్తమ సేవలు అందించిన వారికి ప్రశంసాపత్రాలను అందజేస్తారు. లబ్ధిదారులకు ఆస్తుల పంపిణీ, స్టాల్స్ పరిశీలన చేస్తారు.

వేడుకల్లో ప్రదర్శించే శకటాలు..

స్వాతంత్ర్య దినోత్సవంలో జిల్లాలోని ప్రధాన ప్రభుత్వవిభాగాలైన అటవీ, జిల్లా గ్రామీణాభివృద్ధి, వైద్య ఆరోగ్యశాఖ, వ్యవసాయశాఖ, ఉద్యానవన, విద్యాశాఖ, మిషన్ భగీరథ, గ్రామీణ నీటిపారుదల శాఖ, స్త్రీ శిశుసంక్షేమశాఖ, రెవెన్యూశాఖ, రోడ్డురవాణాశాఖ, అగ్నిమాపకశాఖలకు చెందిన శకటాలు తమతమ ప్రగతిని చాటి చెప్పనున్నాయి.

సీజనల్‌వ్యాధుల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి


వీసీలో పాల్గొన్న కలెక్టర్, అదనపు కలెక్టర్

ఆసిఫాబాద్, ఆగస్టు 14: వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి ఆమె వీడియోకాన్ఫరెన్స్ ద్వారా అన్నిజిల్లాల కలెక్టర్‌లు, అదనపుకలెక్టర్‌లతో సీజనల్ వ్యాధుల నియంత్రణ, వసతిగృహాలు, గురుకుల పాఠశాలల్లో పరిస్థితులు, స్వచ్ఛదనం-పచ్చదనం, మహిళాశక్తి, ఎల్ఆర్ఎస్-2020తదితరఅంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. వసతిగృహాలు, గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేకదృష్టి సారించాలని తెలిపారు. ఎల్ఆర్ఎస్-2020 ద్వారా భూక్రమబద్ధీకరణ పథకంలో ప్రభుత్వఆదేశాల మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. దరఖాస్తుల పరిశీలన క్షేత్రస్థాయిలో నిర్వహించి చర్యలు తీసుకోవాలన్నారు. వీసీలో కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపుకలెక్టర్ దీపక్‌తివారి, డీఎంహెచ్‌వో తుకారాం భట్, పంచాయతీ అధికారి భిక్షపతి, గిరిజనాభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారాం, తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ పేరుతో రైతుబంధు ఎగ్గొట్టే ప్రయత్నం


మాట్లాడుతున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

బెజ్జూరు, ఆగస్టు 14: ప్రభుత్వం రుణమాఫీ పేరుతో రైతుబంధు ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తోందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ అర్హులైనరైతులకు రుణమాఫీ వర్తించడం లేదన్నారు. ముఖ్యమంత్రి అమెరికా, దక్షణ కొరియాదేశాలను తిరుగుతూ రైతులను పట్టించు కోవడం లేదని ఆరోపించారు. బెజ్జూరు సహకారబ్యాంకులో కుంభకోణం జరిగిందని, దీనిపై అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. గ్రామాలకు రోడ్డు, వంతెనల నిర్మాణాల కోసం స్థానిక ఎమ్మెల్యే ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆరో పించారు. అనంతరం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని తనిఖీచేశారు. కార్యక్రమంలో నాయకులు రాంప్రసాద్, ఖాజాసమియొద్దీన్, నవీన్, రాజ్‌కుమార్, సలీం, ఇస్తారి, మోహన్, షణ్ముక, జ్యోతి, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పిల్లల సంరక్షణపై ప్రత్యేక దృష్టిసారించాలి


అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న అదనపుకలెక్టర్ దీపక్ తివారి

తిర్యాణి, ఆగస్టు 14: అంగన్‌వాడీకేంద్రాల్లో పిల్లల సంరక్ష ణపై ప్రత్యేకదృష్టి సారించాలని అదనపుకలెక్టర్ దీపక్ తివారి అన్నారు. బుధవారం తిర్యాణి మండలం సుంగాపూర్ గ్రామ పంచాయతీలోని అంగన్‌వాడీకేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మౌలికసదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. పిల్లలకు సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందిస్తూ వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకో వాలన్నారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

జైనూర్, ఆగస్టు 14: మండలంలోని పొలాస బిల్లుతాండకు చెందిన జాదవ్ గోపాల్ నాయక్(40) ఈనెల12న రోడ్డు ప్రమాదానికి గురికాగా కరీంనగర్ అపోలో ఆస్పత్రిలో చికిత్సలు పొందుతూ బుధవారం మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఈనెల12న గోపాల్‌నాయక్ ఆసిఫాబాద్ నుంచి తన ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తుండగా కెరమెరి ఘాట్ ప్రాంతంలో పడిపోయాడు. ఈ ప్రమాదంలో అతనికి తీవ్రగాయాలయ్యాయి.

కారు, బైకు ఢీ: ఇద్దరికి గాయాలు

ఆసిఫాబాద్, ఆగస్టు 14: ఆసిఫాబాద్ మండలంలోని బూర్గుడ గ్రామసమీపంలో బుధవారం కారు, బైకుఢీకొన్న సంఘటనలోఇద్దరికి గాయాలయ్యాయి. పట్టణానికి చెందిన శివవర్ష, రాజు బైక్‌పై వస్తుండగా కారు వెనుక నుంచి వచ్చి ఢీకొట్టింది. దీంతో ఇద్దరికి గాయాలు కాగా ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుప్రతికి చికిత్స నిమిత్తం తరలించారు. మెరుగైన వైద్యం కోసం వీరిని మంచిర్యాలకు రెఫర్ చేశారు.

'రేపటి బంద్‌ను విజయవంతం చేయాలి'

ఆసిఫాబాద్, ఆగస్టు 14: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ ఆసిఫాబాద్ హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లాకేంద్రంలో నిర్వహించనున్న బంద్‌ను విజయవంతం చేయాలని జాగోహిందూ కమిటీ అధ్యక్షుడు సంతోష్‌కోరారు. శుక్రవారంసాయిబాబా ఆలయం నుంచిర్యాలీ నిర్వహిస్తామని, విద్యాసంస్థలు, వ్యాపార సముదాయాలు, హోటల్స్‌షాపింగ్ మాల్స్ బంద్‌లో పాల్గొనాలని కోరారు.

విభజన పర్యవసానమే బంగ్లాదేశ్‌లో అల్లర్లు: ఎంపీ


మాట్లాడుతున్న ఎంపీ గోడం నగేష్

కాగజ్‌నగర్, ఆగస్టు 14: మాజీప్రధాని నెహ్రూ అనాలోచిత నిర్ణయాల తోనే దేశ విభజన జరిగిందని, బంగ్లాదేశ్‌లో హిందువులపై ఇప్పటికీ దాడులు జరుగుతున్నాయని ఎంపీ గోడంనగేష్ అన్నా రు. బుధవారం కాగజ్‌నగర్ పట్టణంలో దేశవిభజన గాయాల స్మారక దినోత్సవ సందర్భంగా ఫొటో ఎగ్జిబిషన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దేశవిభజన గాయాలు ఇప్పటికీ మరిచిపోలేనివన్నారు. ప్రస్తుతం జరుగుతున్న హిందువుల ఊచకోత కూడా విభజన పర్యవసనమేనన్నారు. గతంలో జరిగిన తప్పిదాలను పునరావృతం కాకుండా భావితరాల పౌరులకు తెలియజెప్పే ప్రయత్నంగా ఈస్మారక దినోత్సవాన్ని నిర్వహించటం గొప్ప విషయమన్నారు. ఎమ్మెల్యే హరీష్‌బాబు బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు, ఊచకోతను ఖండించారు. దేశవిభజనలో జరిగిన తప్పిదాలతోనే హిందువులపై దాడులు జరుగుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు కొంగ సత్యనారాయణ, ఈర్లవిశ్వేశ్వర్ రావు, అసెంబ్లీకన్వీనర్ గొల్లపల్లి వీరభద్రచారి, పట్టణఅధ్యక్షుడు సిందం శ్రీనివాస్, మహిళామోర్చా జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, ఓబీసీమోర్చా జిల్లా అధ్యక్షుడు చప్పిడి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

బంగ్లాదేశ్ హింసాకాండను ఖండించని ప్రతిపక్షాలు

ఆసిఫాబాద్: బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం హిందువులపై జరుగుతున్న హింసాకాండను ప్రతిపక్షాలు ఖండించడం లేదని ఎంపీ గోడం నగేష్ అన్నారు. జిల్లాపర్యటనలో భాగంగా జిల్లాకేంద్రంలోని పార్టీ రాష్ట్రనాయకుడు సతీష్‌బాబు నివాసంలో మాజీజడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావుతో కలిసి బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో మైనార్టీలుగా ఉన్న హిందువులపై దాడులు జరగడం దారుణమన్నారు. ఇంత జరుగుతున్నా ప్రతిపక్షాలు కనీసం నోరు మెదపడం లేదని ఆరోపించారు. బంగ్లాదేశ్‌లోని హిందువులకు బాసటగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు విశాల్, జయరాజ్, ప్రసాద్‌గౌడ్, కృపాల్, సంతోష్, రాజు, మధుకర్ పాల్గొన్నారు.

టోంకిని హనుమాన్ ఆలయంలో ఎంపీ పూజలు

సిర్పూర్(టి): మండలంలోని టోంకిని హనుమాన్‌ఆలయంలో ఎంపీ గోడం నగేష్ బుధవారం పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో నాయకులు కష్టపడి పనిచేసి బీజేపీ అభ్యర్థులు గెలిచేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేహరీష్‌బాబు, నాగేశ్వర్‌రావు, సత్యనారాయణ, నీరేటి సత్యనారాయణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కోవ లక్ష్మికి జాతీయజెండా అందజేత


జాతీయజెండాను అందజేస్తున్న పోస్టల్ సిబ్బంది

ఆసిఫాబాద్, ఆగస్టు 14: జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే కోవలక్ష్మికి కాగజ్‌నగర్ సబ్‌డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ సతీష్ సిబ్బందితోకలిసి జాతీయ జెండాను అందించారు. ఈ సందర్భంగా ఆయన కేంద్రమంత్రి గజదత్‌సింగ్ షేకావత్ సందేశాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది సీష్, గంగాధర్,బాలాజీ, సుదాకర్, మనోజ్, రాకేష్, అబిషేక్ పాల్గొన్నారు.

ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే

ఆసిఫాబాద్‌రూరల్: జిల్లా కేంద్రంలోని ఆసుపత్రి నిర్వహణ అధ్వానంగా ఉందని రోగులకు కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. బుధవారం రాత్రి జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రోగులవద్దకు వెళ్లి అందుతున్న వైద్యం తీరును, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ రోగులకు కనీస వసతులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారన్నారు. వైద్యులు ఉండడం లేదన్నారు. రాత్రిపూట గర్భిణులు కరెంటులేక చీకట్లో ఇబ్బందులు పడడం బాధ కలిగించిందన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే రోగులకు నాణ్యమైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి ఉండాలి: డీఆర్డీవో

వాంకిడి, ఆగస్టు 14: ప్రతిఇంట్లో మరుగుదొడ్డి ఉండాలని లేకుంటే నిర్మించుకోవాలని డీఆర్డీవో దత్తారాం అన్నారు. బుధవారం వాంకిడి గ్రామపంచాయతీలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణపనులను ఆయన ప్రారంభించారు. గతంలో మరుగుదొడ్డి మంజూరుకాని వారు పంచాయతీ కార్యదర్శివద్ద దరఖాస్తు చేసుకోవాలన్నారు. అంతకుముందు గ్రామపంచాయతీలో ఇంకుడు గుంత నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఆయనవెంట ఎంపీవో అజీజుద్దీన్, ఏపీవో శ్రావణ్, ఏపీఎం మహేష్, కార్యదర్శి శివ ఉన్నారు.

'శిక్షణ తరగతులను జయప్రదం చేయండి'

ఆసిఫాబాద్, ఆగస్టు 14: ఈ నెల16నుంచి18వరకు జిల్లాకేంద్రంలో నిర్వహించే పీడీఎస్‌యూ రాష్ట్రస్థాయి విద్యావైజ్ఞానిక రాజకీయశిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి తిరుపతి అన్నారు. కార్యక్రమంలో నాయకులుహరిచంద్ర,శారద, ప్రసాద్, నిరోషా,ప్రసన్నలక్ష్మి పాల్గొన్నారు.

వాగు దాటి.. వైద్యం చేసి


వాగు దాటుతున్న వైద్య సిబ్బంది

ఆసిఫాబాద్, ఆగస్టు 14: ఆసిఫాబాద్ మండలంలోని మోవాడ గ్రామ పంచాయతీ పరిధి లోని లింబుగూడ గ్రామంలో బుధవారం అడ పీహెచ్‌సీ వైద్యసిబ్బంది వాగుదాటి వైద్యశిబిరం నిర్వహించారు. లింబుగూడ గ్రామానికి వెళ్లేమార్గంలో మధ్యలో వాగు ఉంది. దీనిపై వంతెన లేకపోవడంతో వైద్యసిబ్బంది వాగుదాటి గ్రామానికి చేరుకుని వైద్యపరీక్షలు నిర్వహించారు.గ్రామంలోని 30మందికి పరీక్షలు నిర్వహించి అందులో 20మంది రక్తనమునాలు సేకరించారు. మందులు పంపిణీ చేశారు. వైద్యశిబిరంలో సిబ్బంది మౌనిక, ఉత్తం, రాధ, భగవాన్‌దాస్, సుమిత్ర, యశోద పాల్గొన్నారు.


లింబుగూడలో వైద్యశిబిరం నిర్వహిస్తున్న సిబ్బంది